క్లుప్తంగా

వీధి లైట్ల ఏర్పాటుకు చర్యలు

వేంపల్లి : పంచాయతీలోని వివిధ ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మండల అభివృద్ధి అధికారి దివిజా సంపతి తెలిపారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా దెబ్బతిన్న వీధిలైట్లను సోమవారం పునరుద్ధరించారు. చింతల మడుగుపల్లి, మదీనాపురం, పులివెందుల రోడ్, గాంధీ రోడ్ తదితర ప్రాంతాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి మరమ్మతులు చేయించారు.

కమిటీ సభ్యులదే పూర్తి బాధ్యత

కమలాపురం : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కమిటీ సభ్యులదే పూర్తి బాధ్యత అని కమలాపురం సీఐ షేక్ రోషన్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. వినాయక మండపాల వద్ద ఎలాంటి ఘర్షణలకు, గొడవలకు తావు లేకుండా పూజలు, ఊరేగింపులు, నిమజ్జనాలు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా నిమజ్జనం వద్దకు పిల్లలు, మహిళలు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. సమావేశంలో ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాళాల భజన పోటీలకు ఆహ్వానం

ముద్దనూరు : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని యామవరం గ్రామంలో ఈనెల 9వ తేదీన రాత్రి 8 గంటల నుంచి తాళాల భజన పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.10,016లు, రెండవ బహుమతిగా రూ.5,016లు, మూడవ బహుమతిగా రూ.3,016లు, నాలుగవ బహుమతిగా రూ.1,016లు నగదు చెల్లించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే వారు రూ.216లు ప్రవేశ రుసుము చెల్లించాలని, ఇతర వివరాలకు 9959914204, 7780238412అనే నంబర్లను సంప్రదించాలన్నారు.

పరిహారం కోసం నిరసన

చక్రాయపేట : గత నెల 26న గువ్వలచెరువు ఘాట్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి తక్షణం సహాయం అందేలా చూడాలని బీజేపీ నేతలు సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని కుప్పం గ్రామం వడ్డెపల్లెకు చెందిన ముగురు, చక్రాయపేటకు చెందిన డ్రైవర్‌లు రోడ్డు ప్రమాదంలో చని పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ప్రభుత్వం నుంచి రూ.5లక్షల చొప్పున తక్షణ సాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దారు విజయకుమారికి వినతి పత్రం అందజేశారు. బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

వల్లూరు (చెన్నూరు) : కులాలను, మతాలను కించపరుస్తూ అనేక వర్గాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులలో పోస్టులు పెట్టినట్లయితే అలాంటి వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ పురుషోత్తంరాజు హెచ్చరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరించరాదన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

పెండ్లిమర్రి : మండలంలోని బుడ్డాయపల్లె సమీపంలోని పాపాఘ్నినది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆదివారం రాత్రి ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి దాడులు చేసి మూడు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను స్టేషన్ వద్ద ఉంచి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

జూదరులు అరెస్ట్

కమలాపురం : గొళ్లపల్లె గ్రామ సమీపంలో సోమవారం జూదమాడుతున్న నలుగురిని పట్టుకుని అరెస్ట్ చేసి వారి వద్దనుంచి రూ.3,350 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్ల ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

వేంపల్లె : అలిరెడ్డిపల్లె పొలాల్లో సోమవారం జూదం ఆడుతున్న 5 మందిని అరెస్టు చేసి వారి వద్దనుంచి రూ.12 వేలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ వెల్లడించారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు పాల్గొన్నారు.

పందిరి దగ్ధం

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లె రోడ్డు మారుతిహాల్ సమీపంలో కర్రీస్ పాయింట్ నడుపుతున్న మాబున్ని షాపు ముందు ఉన్న పందిరికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో కొంత భాగం దగ్ధమైంది. దీంతో సుమారు రూ.10 వేల నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మారుతిహాల్, పాత రవీంద్రనాథ హైస్కూల్ సమీపంలో ఆకతాయిల ఆగడాలు ఎక్కువవుతున్నాయని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పగలు, రాత్రి సమయాల్లో మద్యం తాగి, ద్విచక్ర వాహనాలపై కేకలు వేస్తూ వీరంగం సృష్టిస్తున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి


కమలాపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నరేన్ రామాంజులరెడ్డి

కమలాపురం : మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతి వేడుకలను పార్టీ టౌన్ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, కోశాధికారి కొండారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోచిమరెడ్డి నరేన్ రామాంజులరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవరెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, జావీద్, మస్తానయ్య, గఫార్ బాషా, సత్యంరెడ్డి, మోనార్క్, హీరామియ్య, గండి భాస్కర్, మర్రి సుబ్బన్న, దేవదానం, జిలానీ బాషా, షావలి, జెట్టి నగేష్, గౌస్ మో.


సింహాద్రిపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మండల ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి


చెన్నూరులోని అనాథాశ్రమంలో అన్నదానం చేస్తున్న నేతలు


జమ్మలమడుగులో నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


మైలవరం : నివాళులు అర్పిస్తున్న నాయకులు

దీన్, విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నమోదు చేసిన అక్రమ కేసుకు కమలాపురం సబ్‌జైలులో ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డిలను నరేన్ రామాంజులరెడ్డి పరామర్శించారు. పట్టణంలోని అనాథ బాలుర ఛాత్రాలయంలో ఎన్‌సీ పుల్లారెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు.

పులివెందులలో..

పులివెందుల రూరల్ : భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధరరెడ్డిలు ప్రారంభించారు. ముందుగా ఆడిటోరియంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డితో పాటు


పులివెందులలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్‌లు

200 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ కన్వీనర్లు కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడి రమణ, డేనియల్, వైఎస్సార్సీపీ నాయకులు బలరామిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రసూల్, బ్రహ్మానందరెడ్డి, మహేశ్వరరెడ్డి, నీలవర్ధన్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సోఫాల వీరా, రామమునిరెడ్డి, బ్యాటరీల ప్రసాద్, జగన్నాథరెడ్డి, లక్ష్మినారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే నల్లపురెడ్డిపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

పులివెందుల టౌన్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ ఇన్చార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్సీపీ పట్టణ కన్వీనర్ హాల్ గంగాధరరెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ప్రధాన కూడళ్లలో ఉన్న రింగురోడ్డు సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ హఫీజ్, జేసీఎస్ కన్వీనర్లు కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడి రమణ, డేనియల్, కోఆప్షన్ చంద్రమౌళి, ఎస్సీ నాయకులు కోళ్లభాస్కర్, వైఎస్సార్సీపీ నాయకులు రసూల్, ప్రసాద్, పద్మనాభరెడ్డి, సూరి, బలిజసంఘం అధ్యక్షులు గురుప్రసాద్‌లు పాల్గొన్నారు.

దివ్యాంగులకు గృహోపకరణాలు పంపిణీ

పులివెందుల : వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కార్యాలయంలో సప్తగిరి హోటల్ యజమాని కంభం జగదీశ్వర్‌రెడ్డి క్యారియర్లను దివ్యాంగులకు అందజేశారు. వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షుడే ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీ గాయత్రి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు మునీర్, రామగంగిరెడ్డి, నిస్సార్‌బాషా, కటిక చంద్రశేఖర్, ఆర్ఎల్‌వీ ప్రసాద్‌రెడ్డి, వెంకటేష్, రాజ్‌కుమార్, చంద్రఓబుల్‌రెడ్డి, దర్బార్, మునేష్, ఆంజనేయులు, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

వేములలో..

వేముల : స్థానిక బస్టాండు వద్ద మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, మండల కన్వీనర్ నాగెళ్ల సత్య ప్రభావతమ్మ, ఎంపీపీ చల్లాగంగాదేవి, పీసీబీ మాజీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలు మహానేత వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు మాపీరా, స్థానిక సర్పంచ్ రామాంజనమ్మ, మాజీ ఎంపీటీసీ శ్రీరామిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వెంకటనారాయణ, రామసుబ్బారెడ్డి, చలపతి, మదార్‌వలి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గౌస్‌పీరా, మార్కెట్‌మాజీ డైరెక్టర్ రమాదేవి, డీసీసీ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మధుసూదన్‌రెడ్డి, సూర్యుడు, నారాయణస్వామి, డిష్ గోపాల్, గంగులయ్య, గంగాధర, జర్మియా, రాజన్న పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : స్థానిక వైసీపీ నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం అనంతరం నివాళి అర్పించారు. జీసీపల్లె వద్ద గౌరిశంకర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డిలు నివాళి అర్పించారు. మాజీ మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, నాగమల్లారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, వీరారెడ్డి, నాగమల్లారెడ్డి, నాగిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, హుస్సేన్, రాజగోపాల్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్, నాగమల్లేశ్‌లు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : స్థానిక రాయచోటి, పులివెందుల రింగ్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి సీకే దిన్నె జెడ్పీటీసీ సభ్యుడు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పోచమరెడ్డి నరేన్ రామాంజులరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీలు నారాయణరెడ్డి, నారే నాగరాజు, సర్పంచు సురేంద్రరెడ్డి, నాయకులు నీలకంఠారెడ్డి, రమణారెడ్డి, కువైట్‌బాషా, యూత్ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, విశ్వనాథ్, లక్ష్మీనారాయణరెడ్డి, సుమన్, వెంకట్‌రెడ్డి, కష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె: స్థానిక మూడు రోడ్లలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వీరపునాయునిపల్లె ఎంపీటీసీలు రాఘవ యాదవ్, వెంకటరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : స్థానిక బస్టాండ్, గురిజాల క్రాస్, వై.ఎస్.ఆర్. మెమోరియల్ పార్క్, కుమ్మరాంపల్లి కాలనీల్లోని వై.ఎస్.ఆర్.విగ్రహాలకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ జాఫర్, రాజగోపాల్‌రెడ్డి, అరవిందనాథరెడ్డి, బి.ఎం.బ్రహ్మానందరెడ్డి, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, పవన్ చంద్రారెడ్డి, ద్వారకనాథరెడ్డి, మహేశ్వరరెడ్డి, ప్రహ్లాదరెడ్డి, నారాయణరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బాబురెడ్డి, చెన్న కేశవరెడ్డి, సుభాష్‌రెడ్డి, మధు, కృష్ణారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బషీరు, నజీరు, షబ్బీరు, గౌస్, రామ్మోహన్, గంగాధర, ప్రసాదు, శివ, దినేష్ పాల్గొన్నారు.

చెన్నూరులో..

వల్లూరు (చెన్నూరు) : స్థానిక పునీత్ లారెన్స్ అనాథాశ్రమంలో వృద్ధులకు వైఎస్సార్ సీపీ నేతల ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఉప్పరపల్లె ఎంపీటీసీ నిరంజన్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మండల బీసీ నాయకుడు నిత్య పూజ, చంద్ర, రమణ, శ్యామ్ పాల్గొ న్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పాంటెన్ వద్ద ఉన్న వైఎస్సార్ చిత్ర పటానికి పాలాభిషేకంతోపాటు నివాళులర్పించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక తాజ్‌మహల్ హాల్ సమీపంలో ఉన్న వైఎస్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సింగరయ్య, కౌన్సిలర్ ముల్లాజానీ, కోఆప్షన్ సభ్యుడు లక్షుమయ్య, మార్బల్ శ్రీను, వేణు, కిరన్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో..

మైలవరం : ధన్నవాడ గ్రామంలోని వైఎస్ విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ధన్నవాడ మహేశ్వరరెడ్డి, రామాంజనేయ యాదవ్, సర్పంచ్ జయశ్రీ, నవీన్, ఈశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కోడిగాండ్లపల్లె సమీపంలోని ఏసుకరుణాలయంలో అనాథలకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, నవజ్యోత్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, తిరుమలరెడ్డి, గోపాలకృష్ణయ్య, సూర్య మునిరెడ్డి, హేమంత్, చందు, వెంకట్, ప్రభాకర్, ప్రతాప్, మునెయ్య, వాసు తదితరులు పాల్గొన్నారు.


వేంపల్లెలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి


వేములలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మండల ఇన్‌చార్జి, కన్వీనర్, ఎంపీపీలు


పెండ్లిమర్రిలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


వీఎన్‌పల్లెలో నివాళి అర్పిస్తున్న మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి

తొండూరులో..

తొండూరు : స్థానిక ఇనగలూరు బస్టాప్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్సీపీ తాలూకా ప్రధాన కార్యదర్శి దశరథరామిరెడ్డి, సర్పంచ్ గంగయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డి, డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ విజయశంకర్, సర్పంచులు రామసుబ్బారెడ్డి, గోపాల్, గురుమోహన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, బాలఎరికల్‌రెడ్డి, నడిపి ఎరికలరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామాంజులరెడ్డి, కృష్ణారెడ్డి, గంగిరెడ్డి, బంగారు మునెయ్య, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : లింగాల, పెద్దకుడాల, వెలిదండ్ల, మురారిచింతల, తదితర గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


ముద్దనూరులోని అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న స్థానిక నాయకులు


తొండూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు


లింగాలలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు

మున్సిపాలిటీలో పర్యటించిన కమిషనర్

పులివెందుల టౌన్ : పులివెందుల మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో సోమవారం మున్సిపల్ కమిషనర్ రాముడు పర్యటించారు. శానిటేషన్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. మెయిన్ రోడ్డు వెంబడి ఉన్న హోటళ్లు, దుకాణాల యజమానులతో మాట్లాడుతూ చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. పట్టణ ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలన్నారు. అనంతరం నీటి సరఫరా మస్టర్ పాయింట్‌ను తనిఖీ చేశారు. అలాగే ప్రశాంతి నగర్ వార్డు సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టి, ఇతర రికార్డులను పరిశీలించారు. సమయ పాలన పాటిస్తూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ ఏకనాథ్, సచివాలయ శానిటరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మెయిన్ బజార్‌లో యూజీడిని శుభ్రం చేయిస్తున్న కమిషనర్ రాముడు

కార్మికుల సమస్యలపై దృష్టి సారించండి

ఎర్రగుంట్ల : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమించడం తప్పదని ఏపీ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆర్టీపీపీలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేశారని అదే తరహాలో ఏపీలో కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించే విషయంలో ఏపీ జెన్‌కో యాజమాన్యం నుంచి ఆశించిన స్పందన లేదన్నారు. కార్మికుల సమస్యలపై సీఎంకు పంపించే కరపత్రాలను విడుదల చేశారు.

డ్రగ్స్ వాడకంతో జీవితాలు నాశనం

వేంపల్లి : విద్యార్థులు డ్రగ్స్ వాడకంతో వారి జీవితాలు నాశనం అవుతాయని ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. సోమవారం ట్రిపుల్ ఐటీలోని జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఎన్నో అనర్థాలు జరగడంతో పాటు వారి జీవనశైలి దెబ్బతింటుందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి రవికుమార్, కోఆర్డినేటర్ మధుసూదనరెడ్డి, అకడమిక్ డీన్ రత్నకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

కమలాపురం : ప్రజలకు ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని ఆర్డీఓ వెంకటపతి తెలిపారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో ఉన్న సివిల్ సప్లై గోడౌన్‌ను ఆయన తదితర స్టాక్‌ను పరిశీలించారు. స్టాక్‌కు సంబంధించిన రికార్డులను ప్రతి రోజు అప్‌డేట్ చేస్తూ ఉండాలన్నారు. అలాగే రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ జరిగే విధంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలని తహసీల్దార్ శివరామిరెడ్డిని ఆదేశించారు. గోడౌన్ ఇన్‌చార్జి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


సరుకులను పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకటపతి

ఇ-క్రాప్, ఇకేవైసీ నమోదు తప్పని సరి

కమలాపురం : ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పని సరిగా ఇ-క్రాప్, ఇకేవైసీ నమోదు తప్పని సరిగా చేసుకోవాలని ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం పరిధిలోని పెద్దచెప్పలి, చిన్న చెప్పలి గ్రామాలలో జరుగుతున్న పంట నమోదును ఆయన పరిశీలించారు. డివిజన్ పరిధిలోని కమలాపురం, ఎర్రగుంట్ల, వీఎన్‌పల్లె, వల్లూరు మండలాలకు చెందిన 6534 మంది రైతులు 18920 ఎకరాలలో పంట నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీలోగా ఇ-క్రాప్ బుకింగ్ నమోదుకు అవకాశం ఉన్నందున పంటలు సాగు చేసి, ఇప్పటికి నమోదు చేసుకోని రైతులు రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి వీఏఏలను సంప్రదించి ఇ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. డివిజన్ పరిధిలోని 1222 మంది రైతులు మాత్రమే ఇకేవైసీ చేసుకున్నారని, మిగిలిన రైతులు కూడా తప్పనిసరిగా ఇకేవైసీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : కంది పంట సాగు చేసిన రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన కీర్తిపల్లెలో సాగు చేసిన కందిపంటను పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం మండలంలో 452 ఎకరాల్లో కంది పంటను రైతులు సాగు చేశారన్నారు. ప్రస్తుతం పంట 15 నుంచి 30 రోజుల కాల వ్యవధిలో ఉందని చీడ పీడల నుంచి కాపాడు కొనేందుకు వేప నూనె ఎకరానికి లీటరు చొప్పున పిచికారి చేయాలన్నారు. సాళ్లలో మొక్కకు మొక్క కు మధ్య 20సె.మీ దూరం ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కంది పంట సాగు చేయు రైతులు దుక్కిలో 8 కిలోల నత్రజని, 20 కిలోల బాస్వరం వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


వీఎన్‌పల్లె : కందిపంటను పరిశీలిస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి

వేములలో..

వేముల : ఖరీఫ్‌లో సాగైన పంటలకు ఇ పంట నమోదు చేయించుకున్న రైతులు ఇకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఓ చెన్నారెడ్డి తెలిపారు. వేములలో సోమవారం ఈ పంట నమోదును ఆయన పరిశీలించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 12,438 ఎకరాలలో ఈ పంట నమోదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 95 శాతం మేరం ఇ పంట నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వీఏఏ ఎలీషా, రైతులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : పంటలు సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు తప్పని సరిగా చేయించాలని వ్యవసాయాధికారి ఓబులేసు తెలిపారు. సోమవారం ఆయన మాచునూరు, తుమ్మలూరు గ్రామ పొలాల్లో పంట నమోదును పరిశీలించి మాట్లాడారు. పంట నమోదు చేయకపోతే ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీలు రావన్నారు. పంట సాగు చేసిన ప్రతి ఎకరా పంట నమోదు చేయాలన్నారు. మండలంలో ఇప్పటి వరకు 5,259 ఎకరాల్లో పత్తి, వేరుశనగ, మినుము, వరి, కొర్ర, ప్రొద్దుతిరుగుడు పంటలు సాగు చేశారన్నారు. ముందుగా పంట నమోదు గురించి క్షేత్రస్థాయిలో సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వీహెచ్ఏలు, రైతులు పాల్గొన్నారు.

పదవీ విరమణ

పులివెందుల టౌన్ : స్థానిక చిన్నన్నరూములో పింఛనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగుల భవనంలో 2024 పదవి విరమణ పొందిన 30 మంది ప్రభుత్వ ఉద్యోగులకు సోమవారం సన్మాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రసిడెంట్ గోపాల్‌రెడ్డి, సెక్రటరీ కొండారెడ్డి, పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

కమలాపురం : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణుగోపాల్, కమలాపురం ఏరియా కార్యదర్శి పి.చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు స్థానిక క్రాస్ రోడ్డు వద్ద నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా ధర్నా చేపట్టి మాట్లాడారు. రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయని మండిపడ్డారు. సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

గండిలో బీడీ, సిగరెట్లు, గూట్కాలు కాల్చివేత

చక్రాయపేట : గండి ఆలయ ప్రాంగణంలో నిబంధనలకు విరుద్ధంగా బీడీలు, సిగరెట్లు, గూట్కాలు విక్రయిస్తున్న దుకాణాలపై సోమవారం దాడులు నిర్వహించి దొరికిన వాటిని కాల్చి వేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. సెప్టెంబరు 1వ తేదీ నుంచి గండిలో బీడీలు, సిగరెట్లు, గూట్కాలు విక్రయించరాదని ఇదివరకే దుకాణల యాజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. ఆలయ ప్రాంగణంలో ఎవరైన పొగతాగడం, మద్యం సేవించడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కేసరి, ఇన్‌స్పెక్టర్ రవిచంద్రారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దాసిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


కాల్చివేస్తున్న ఆలయ సిబ్బంది

విశేష స్పందన

పులివెందుల టౌన్ : స్థానిక అమ్మవారిశాలలో వాసవిక్లబ్, ఆవోపా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కిమ్స్ సవేరా హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. వాసవిక్లబ్ ప్రసిడెంట్ మహేంద్రబాబు, ఆవోపా సంఘ అధ్యక్షుడు దినేష్‌కుమార్, పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రవికుమార్, వాసవిక్లబ్ జోనల్ చైర్‌పర్సన్ నాగభూషణం, ఆవోపా సంఘం జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా, వాసవి క్లబ్, ఆవోపా సభ్యులు పాల్గొన్నారు.